# Press Clippings on 29.10.2014

## ఈసీఐఎల్ డివిడెండ్ రూ.9.48 కోట్లు



డివిడెండ్ చెక్కును అణు ఇంధన శాఖ కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.సిన్హాకు అందిస్తున్న ఈసీఐఎల్ సీఎండీ సుధాకర్, ఇతర ఉన్నతాధికారులు

ఈనాడు, హైదరాబాద్: ఈసీఐఎల్ (ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) 2013-14 ఆర్థిక సంవత్సరానికి రూ.9.48 కోట్ల మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లించింది. ఈ మొత్తానికి చెక్కును ఈసీఐఎల్ సీఎండీ పి.సుధాకర్, అణు ఇంధన కమిషన్ ఛైర్మన్, కేంద్ర ప్రభుత్వ అణు ఇంధన శాఖ కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.సిన్హాను కలిసి అందజేశారు. ఈసీఐఎల్ 2013-14లో రూ.1,456 కోట్ల టర్నోవర్‌ను నమోదు చేసింది. దీనిపై రూ.68 కోట్ల పన్నుకు ముందు లాభాన్ని ఆర్జించింది.

*Eenadu (Business)*

## ఈసీఐఎల్‌కు రూ.68కోట్ల లాభం



అణు ఇంధన కమిషన్ చైర్మన్ ఆర్.కె.సిన్హాకు డివిడెండ్ చెక్కును అందజేస్తున్న ఈసీఐఎల్ సీఎండీ పి.సుధాకర్, డైరెక్టర్లు వివిఎస్‌బి బాబు, కిషోర్ రుంగ్తా తదితరులు

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఈసీఐఎల్ సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1,456కోట్ల టర్నోవర్ సాధించినట్లు యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. ఈమేరకు సంస్థ రూ.68కోట్ల లాభం ఆర్జించిందని, గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది రూ.31కోట్లు (120శాతం)అధికమని పేర్కొన్నారు. ఆదాయపన్ను చెల్లింపు తర్వాత సంస్థ నికర లాభం రూ.47కోట్లుగా తేలిందని, ఈ డివిడెండ్ మొత్తాన్ని మంగళవారం ముంబైలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈసీఐఎల్ సీఎండీ పి.సుధాకర్, డైరెక్టర్లు వివిఎస్‌బి బాబు, కిషోర్ రుంగ్తా తదితరులు భారత ప్రభుత్వ కార్యదర్శి, అణు ఇంధన కమిషన్ చైర్మన్ ఆర్.కె.సిన్హాకు చెక్కు రూపంలో అందజేసినట్లు వెల్లడించారు.

*Sakshi (Business)*

## ఈసీఐఎల్ కంపెనీ డివిడెంట్ చెక్కు డీఏఈకి అందజేత



చెక్కును అందజేస్తున్న ఈసీఐఎల్ కంపెనీ సీఎండీ సుధాకర్, డైరెక్టర్లు

కుషాయిగూడ: కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈసీఐఎల్ కంపెనీ 2013-2014 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన లాభంలోని కొంత ప్రావిడెంట్ ఫండ్‌ను డివిడెంట్ రూపంలో 9.48 కోట్ల రూపాయల చెక్కును ఈసీఐఎల్ కంపెనీ (సీఎండీ) చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ మంగళవారం బొంబాయిలోని అటోమిక్ ఎనర్జీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఆర్.కె.సిన్హా కు చెక్కును అందజేశారు. అందజేసిన వారిలో ఈసీఐఎల్ కంపెనీకి చెందిన కిషోర్ రుంగ్టా(డైరెక్టర్ ఫైనాన్స్), వి.ఎస్.డి.బాబు(డైరెక్టర్ పర్సనల్) పాల్గొన్నారు.

*Namastey Telangana*

## ECIL PAYS DIVIDEND



*P Sudhakar (3rd from left), CMD, ECIL, handing over dividend cheque of ₹ 9.48 Crore to Dr R K Sinha, Chairman, AEC and Secretary, DAE.*

*The Hans India (Business)*

## ECIL posts ₹47 crore net

Hyderabad, October 28

Electronics Corporation of India Ltd (ECIL) has paid a dividend of ₹9.48 crore to the Department of Atomic Energy (DAE) for the year 2013-14. The Hyderabad-based public sector unit under the DAE posted a net profit of ₹47 crore (₹26 crore last year) on a turnover of ₹1,456 crore for the fiscal 2013-14. It saw a growth of 80 per cent in profits over the previous fiscal. P Sudhakar, Chairman and Managing Director, handed over a cheque to RK Sinha, Chairman, Atomic Energy Commission and Secretary, DAE. OUR BUREAU

*Business Line*